TIMES OF VARTHA (14-06-24)F_times of varha main (13-2).qxd 6/14/2024 5:35 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 14 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 331 | పేజీలు 06 | వెల : 6/-


## కొత్తగా 'మహిళాశక్తి' క్యాంటీన్లు



**కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండుల్లో ఏర్పాటు**

**150 క్యాంటీన్లు లక్ష్యం: సీఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


రాష్ట్రంలో 'మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్న క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్ల పనితీరుపై అధ్యయనం చేసినట్టు వివరించారు. రెండేండ్లలో 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్ల నిర్వహణపై గ్రామ సమాఖ్య సంఘాలకు శిక్షణ ఇచ్చి, వాటికే అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ల పనితీరు, నిర్వహణకు అవసరమయ్యే స్థలం, రోడ్‌మ్యాప్ అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాలని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్‌ను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్, ఆరోగ్యశాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, టూరిజంశాఖ డైరెక్టర్ నిఖిల, కార్పొరేషన్ ఎండీ రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో అమ్ముడుపోతున్న న్యాయం?

# రాజ్యమేలుతున్న అక్రమ నిర్మాణాలు?

- బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తూతూ మంత్రంగా అధికారుల దస్త్రాల పరిశీలన
- సర్వే సెటిల్మెంట్ గ్రామ, పట్టణ నక్షాలతారుమారు అధికారులకు బూరడి కొట్టించాలన్న ప్రయత్నం?
- హెచ్ఎండిఏ నక్షాలు లేని సర్వే నెంబర్లపై భవన నిర్మాణాలకు హెచ్ఎండిఏ ఇటు భువనగిరి మున్సిపల్ అధికారుల అనుమతులు
- భువనగిరి పట్టణ ఏరియా ఆస్పత్రి వెనుక భాగంలో సర్వేనెంబర్ 693లో వక్ఫ్ భూమిలో నిర్మాణాలు
- భాగాయత్ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 119 తరి భూమిలో అనుమతులు.. మోసపోనున్న కొనుగోలుదారులు
- అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి!
- విలువైన వక్ఫ్ భూములను కాపాడాలంటూ ఎమ్మెల్యేతో ఉన్న కోరుతున్న మైనార్టీ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాష్ట్ర యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటు సంబంధిత క్యాబినెట్ మంత్రి కొండ సురేఖ ఇటీవల రాష్ట్రంలోని వక్ఫ్ భూములతో పాటు ప్రభుత్వ నిషేధిత భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు కూతవేటు పిట్ట దూరంలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో న్యాయం అమ్ముడుపోతుండగా అన్యా యంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడు గుల్లా రాజ్యమేలుతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారు.

**ఈనెల 31న పైసే మే పరమార్థం భూముల కబ్జాలపై ఉక్కు పాదం అంటున్న ముఖ్యమంత్రి అన్న శీర్షిక టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రికలో ప్రధానంగా ప్రచురితమైంది.**

ఈ వార్తకు ఇటీవల భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన రామానుజుల రెడ్డి స్పందించి, వక్ఫ్ సర్వే నెంబర్ 693లో చెప్పట్టుతున్న బహుళ

మిగతా 6లో..

## టిపిసిసి అధ్యక్ష పదవి

## బీసీ వర్గానికా? ఆదివాసి సీతక్కకా?

- ఉత్కంఠ రేపుతున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి (ఖాజా భాయి)



తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా ఈనెల 27తో 3 సంవత్సరాల కాలం పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో నూతన పార్టీ అధ్యక్షుడిని నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ప్రకటించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలుగా అధికారాన్ని దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఉత్తమ్‌కుమార్ రెడ్డి సుదీర్ఘకాలం టీపిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకపోవడంతో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రేవంత్ రెడ్డిని టిపిసిసి అధ్యక్షులుగా నియమించిన విషయం కూడా తెలిసిందే. ఆయన హయంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. రాష్ట్ర మంత్రివర్గంలో నామినేట్ పదవుల్లో, ఎమ్మెల్యేలు, ఎంపీలలో అత్యధిక శాతం రెడ్డి సామాజిక వర్గం ఉండటంతో బీసీ సామాజిక వర్గానికి టిపిసిసి అధ్యక్ష పదవిని ఎఐసిసి వర్గాలు మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగించేందుకు ఫుల్ టైం, తెలంగాణ రాష్ట్రంలో ఫేస్ వాల్యూ కలిగిన బీసీ నాయకుడిని నియమించేందుకు పావులు కదుపుతున్నట్లు విశ్వసినీయ సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా లాయర్ విద్యావంతుడైన, గౌడ సామాజిక వర్గానికి చెందిన మధుయాష్కీతోపాటు ప్రస్తుత ఎంపీ సురేష్ శట్కర్, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ అద్దంకి దయాకర్, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పేర్లను పరిశీలనలో తీసుకొని ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని అధిష్టానం కోరన్నట్లు సమాచారం. అంతేగాక ఒక మహిళా నాయకురాలు పేరును కూడా పరిగణలో తీసుకున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా సుదీర్ఘ కాలం అనంతరం బీసీ వర్గాలకు చెందిన నాయకులకు టిపిసిసి అధ్యక్ష పదవి ఏట్టకేలకు బీసీ వర్గాలకు వరించనున్నట్లు రాజకీయ వర్గాలు ఆశాభావం తెలుపుతున్నాయి.

## రూ.8 వేల కోట్లు ఖర్చుపెట్టి..

# ఎకరాకైనా నీళ్లివ్వలేదు

- ఆగస్టు 15 నాటికి ఏన్కూరు ద్వారా నీళ్లు
- 1.20 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందిస్తాం
- ఏన్కూరు కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా నామకరణం
- నీటి పారుదల రంగాన్ని కేసీఆర్ నాశనం చేశారు
- సీతారామ రీడిజైన్‌తో ప్రజాధనం దుర్వినియోగం
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు పరిధిలోని ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం పూర్తి చేసి 1.20లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.2,654కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను గత ప్రభుత్వ పాలనలో రీడిజైన్ చేసి అంచనా వ్యయాన్ని రూ.20వేల కోట్లకు పెంచారని దుయ్యబట్టారు. పదేళ్లలో రూ.8వేల కోట్లు ఖర్చు చేసి.. ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వాకం వల్లే రాష్ట్రంలో నీటిపారుదల రంగం నాశనమైందని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకొచ్చి గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భద్రాద్రి జిల్లాలో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ నిర్మాణ పనులను గురువారం మంత్రుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా భారీ విద్యుత్ మోటార్ల కోసం ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌ను వారు ప్రారంభించారు. అనంతరం ములకలపల్లి మండలం పూసూరు పంపుహౌస్ వద్ద ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు- ఎన్నెస్పీ కెనాల్‌ను లింక్ చేయడానికి ఏన్కూరు లింక్ కెనాల్(9కిలోమీటర్లు)ను పూర్తి చేయాలని నిర్ణయించి, రూ.72కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ లింక్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం పంపుల ట్రయల్ రన్ కోసం ప్రాసెసింగ్ కొనసాగుతుందని తెలిపారు. 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీల పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో నీటి పారుదల రంగాన్ని కేసీఆర్ నాశనం చేశారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. ప్రణాళిక లేకుండా నిధులు దుబారా చేసి, కోలుకోలేని విధంగా రాష్ట్రానికి నష్టం చేకూర్చారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.90,400 కోట్లు ఖర్చు పెట్టి 93,000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సృష్టించగలిగారని ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.27వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.8,000 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. ఆగస్టు 15లోగా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతులకు గోదావరి నీళ్లను అందిస్తామన్నారు. పాలేరు లింక్ కెనాల్‌లో భాగంగా జూలూరుపాడు వద్ద టన్నెల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీతారామ ప్రధాన కాలవ వెంట ఉన్న కొత్తగూడెం, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిర్మించనున్నట్లు చెప్పారు. ఏడాదిన్నరలోగా సీతారామ పనులన్నీ పూర్తి చేస్తామన్నారు.

### కష్టమైనా సీతారామ పూర్తి చేస్తాం

కష్టమైనా, భారమైనా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం లింక్‌కెనాల్ హెడ్‌వర్క్, ఎత్తిపోతల పనులు పూర్తయ్యాయని, కొంత భూసేకరణతోపాటు జూలూరుపాడు, పాలేరు లింక్ కెనాల్‌కు సంబంధించి రెండు టన్నెళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా వైరా, లంకసాగర్ ప్రాజెక్టులకు నీళ్లు తీసుకెళ్తే.. కొంతమేర సాగర్ ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు.

# పార్టీ గొడవలతో వచ్చి భూమి భూమి కాజేత!

## భూమి ఇప్పించాలని వృద్ధురాలి ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త మోతె





కోదాడ మోతె పార్టీ గొడవలతో వచ్చి భూమి కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు,పురుగుల మందు డబ్బా తో ధర్నా చేసిన వృద్ధురాలు.ఎర్ర కమలమ్మ భర్త పెద వెంకట్ రెడ్డి వయస్సు 85 కాగా.కమలమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన.ఎర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి జానయ్య తన స్వంత భావ కొడుకు అయిన. శ్రీనివాస్ రెడ్డి పార్టీ సూర్యాపేట జిల్లా ఆత్మకూరు యస్ మండలం ఇస్తాల పురం గ్రామానికి చెందిన వ్యక్తి పార్టీ గొడవల కారణంగా ,మా ఇంటికి వచ్చి చదువు కోవడం కోసం డబ్బులు కావాలని. అప్పుగా తీసుకొని. ఉద్యోగం వచ్చాక తీసుకున్న డబ్బులు వడ్డీ తో సహా ఇస్తానని చెప్పాడని. తెలిపింది. నాభర్త ను .హాస్పిటల్ కు తీసుక వెళుతున్నట్లు. చెప్పి మోసపూరితంగా. 2016 లో సర్వే నంబర్ 121/ఆ, 11 ఎకరాల 02 గుంటలు. సర్వే నంబర్ 124 .లో 3 ఎకరాల 34 గుంటలు గిఫ్ట్ డి డి, క్రింద సుమారు గా 14 ఎకరాల 36 గంటల భూమి నీ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని 2017 లో రైతు బంధు డబ్బులు ఎకౌంట్ లో జమ కావడం లేదని పలువురి అధికారులకు పిర్యాదు చేయగా అట్టి భూమి నీ పేరు పైన లేదని ఎర్ర శ్రీనివాస్ రెడ్డి పైన ఉన్నదనీ తెలిపారు ఇట్టి విషయమై గ్రామ పెద్దల సమక్షం లో పంచాయితీ పెట్టగా 7 లేదా 8 నెలల లోపు పూర్తి గా పట్టా మార్పిడి చేస్తానని చెప్పినప్పటికీ నేటికీ మార్చలేదని వాపోయింది 2018 నవంబర్ నెల 21 వ తేదీన నాభర్త ఆరోగ్యం బాగాలేక పోవడం తో హైదారాబాద్ కు తీసుక వెళ్ళి మరు నాడు నా భర్త వెంకట్ రెడ్డి కి ఉదయం ఎనిమిది గంటల కు పెరుగు అన్నం పెట్టాడని అన్నం తిన్న కొద్ది సేపటికే నాభర్త చని పోయాడని గోడు గోడున విలపించింది నా భర్త మరణం అనంతరం సుమారు 5 నెలల వరకు నేను కోలుకోలేదని ఆ తరువాత మళ్ళీ నా భూమి నాకు పట్టా చేయించాలని అడగటం తో నన్ను తీవ్రంగా కొట్టి చిత్ర హింసలు పెట్టాడని రోదిస్తూ చెప్పింది ఇంటి స్థలం సుమారు 13 గుంటలు ఉండగా కొంత ఇంటి నిర్మాణం చేసుకున్నానని మిగతా భూమి నా భర్త మృతి తో అప్పులు కావడంతో సుమారు 4 గుంటలు అమ్మటం జరిగిందని మరి కొంత భూమిలో జి యో టవర్ నిర్మాణం చేయగా చదువు రాని నాకు జి యో టవర్ నిర్మాణం డబ్బులు రాకుండా శ్రీనివాస్ రెడ్డి భార్య పై రాయించు కున్నాడని నేను ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవిస్తున్నానని నాకు పిల్లలు లేక పోవడం తో ఆపదలో ఉన్న నా భావ కొడుకని చేరదీస్తే మోసారితంగా భూమిని పట్టా చేసుకున్నాడని నా భర్త చావుకు కారణమైన శ్రీనివాస్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని తహసీల్దార్ సంఘమిత్ర ను కోరుకుంటూ తెలిపింది

## ఎంపి సురేష్ శెట్కార్‌కు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ ను హైద్రాబాద్ లోని ఆయన స్వగృహంలో గురువారం కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి,పెద్ద కొడప్ గల్ మండల నాయకులు మల్లప్ప పటేల్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.లింగాయత్ లను ఓబీసీ లో చేర్చడానికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాయత్ సమాజానికి ఎంపి షెట్కార్ చేసిన సేవలుమరు వలేమన్నారు.ఆయన కృషివల్లనే 2009లో అప్పటి ముఖ్య మంత్రి స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి లింగాయత్ లను బీసీలో చేర్చారని తెలిపారు.అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి లింగాయత్‌ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగాయత్ నాయకులు సంతోష్ పటేల్,ఆకాష్ పటేల్,పవన్ దేశాయ్,లింగాయత్ సమాజ్ సభ్యులు,పెద్దలు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ నీ హైదరాబాద్ లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజంసాగర్ మండల పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి నిధుల గురించి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్, నిజాంసాగర్ మండల ఉపాధ్యక్షుడు పాతకోటి రామలింగం, వెంకట్రామిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నారి అపహరణ కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చిన్నారిని అపహరణ చేసిన కేసులో ముద్దాయికి ఏడాది పాటు జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా విధిస్తూ బోధన్ అసిస్టెంట్ సెషన్ కోర్టు జడ్జి దేవన్ అజయ్ కుమార్ గురువారం తీర్పు వెల్లడించారు. బోధన్ కోర్టు లైజనింగ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు మేకల లక్ష్మికి ముగ్గురు పిల్లలు. భర్తతో గొడవల కారణంగా తన చిన్న కూతురు పది నెలల పాపను తీసుకొని తల్లి ఇంటి వద్ద చిన్నమావంది గ్రామంలో జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న పాప ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు 7నవంబర్ 2022 నాడు ఉదయం 10 గంటలకు చికిత్స కోసం అడ్మిట్ చేసినారు. 9నవంబర్ 2022 రాత్రి ఫిర్యాదురాలు కల్లు త్రాగి పట్టణంలోని నాదెల్లి మసీదు దగ్గర తన పాపతో కలిసి నిదురపోయింది. మరునాడు ఉదయం నిద్ర లేచే సరికి పాప కనిపించలేదు. తన భర్త తన పాపను తీసుకెళ్లాడని అనుమానం ఉన్నదని తన పాప ఆచూకీ కనిపెట్టాలని బోధన్ పట్టణ పోలీస్ లకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆనాటి సీఐ బీడీ ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేయడంతో పట్టణ ఎస్ఐ నవీన్ దర్యాప్తు పూర్తి చేసి గంగామణి, అంజలి, షామీం బేగం, షహనాజ్ పర్వీన్ దోషులను పట్టుకుని చార్జి షీట్ వేయడం జరిగింది. ఈ కేసులో పోలీసుల తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య వాదించారు. బోధన్ అసిస్టెంట్ సెషన్ జడ్జి దేవన్ అజయ్ కుమార్ పూర్తి విచారణ చేపట్టి ముద్దాయి చిన్నకుట్ల గంగామణికి ఏడాది పాటు కఠిన కారాగార జైలు శిక్ష, 100 రూపాయల జరిమానా విధించారు. ఒకవేళ వంద రూపాయల జరిమానా కట్టలేని పక్షంలో 15 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో వెల్లడించారు. ఈ కేసు విచారణకు సహకరించిన వారిలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, బోధన్ పట్టణ సీఐ వీరయ్య, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శంకర్, కోర్టు పోలీసులు లక్ష్మణ్, గణేష్ లు ఉన్నారు.

## నేడే బాన్సువాడ ఎంసీహెచ్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొన తేదీ 14.06. 2024(శుక్రవారం) నాడు ఉదయం 10 గంటలకు బాన్సువాడ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకని దాతలు ముందుకు వచ్చి తమ రక్తాన్ని దానం చేసి ప్రాణ దాతలు కాగలరు అని వారు రక్తదాతలను కోరుతున్నారు.రక్తదానం చేసే వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ వివరాలు అందించగలరు.9652952289. 9290114129,9959702346,7382032932,8790502628. రక్త దానం చేసే దాతలకు బ్లడ్ బ్యాంక్ తరుపున ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరుగుతుంది అని వారు పేర్కొన్నారు. రక్తదానం చేసే దాతలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ప్రభుత్వ దవాఖాన నిర్వాహకులు కోరుతున్నారు.

## ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఉపాధ్యక్షునిగా ఎన్నిక అయిన సందర్భంగా గువారం రోజు న్యాయవాద బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది, ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని,హెల్త్ ఇన్సూరెన్స్ న్యాయవాద సంక్షేమ నిధి పెంపు, యువ న్యాయవాదుల స్టైఫెండ్ ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ సన్మాన కార్య క్రమంలో నిజామాబాద్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్,ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంతరావు, గ్రంథాలయ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, నారాయణ దాసు,మాణిక్ రాజ్,రవి,రఘువీర్,శ్రీమన్,సాహితీ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### ప్రైవేటు స్కూల్ ఫీజులపై ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని పి.డి.ఎస్.యూ డిచ్ పల్లి మండల నాయకుడు వరుణ్ అన్నారు. ఈ సందర్భంగా డిచ్ పల్లి మండల పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాల లలో అనేక సమస్యలు ఉన్నాయని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పుస్తకాలు సకాలంలో ఇవ్వాలని, త్రాగునీరు కొరత లేకుండా చూడాలని, విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్, క్లాస్ రూం లు నిర్మించాలని అన్నారు. ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, అఖిల్ పాల్గొన్నారు

## జై విజ్ఞాన్ పుస్తకానికి పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ప్రముఖ కవి, బాల సాహితీవేత్త, ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు రచించిన "జై విజ్ఞాన్ " పుస్తకం పెందోట సాహితీ పురస్కారం -2024 కు ఎంపికైన ట్లు సంస్థ అధ్యక్షుడు పెందోట వేంకటేశ్వర్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన పోటీలో బాలసాహిత్య విభాగంలో జై విజ్ఞాన్ ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ పురస్కారం కోసం రెండు రాష్ట్రాల నుంచి 80 పుస్త కాలు పోటీపడగా కాసర్ల రచన ఎంపికైనట్లు వారు తెలిపారు.బడిపిల్లల కోసం డాక్టర్ కాసర్ల రాసిన ఈ "జై విజ్ఞాన్ "పుస్తకంలో మొత్తం పది నాటికలున్నాయన్నారు.ఈ నాటికలన్నీ పాఠశాలల్లో వివిధ సందర్భాలలో వేదికల మీద ప్రదర్శించడానికి యోగ్యంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఆకాశవాణి రేడియో ద్వారా ప్రసారమైన నాటికలు ఇందులో ఎనిమిది ఉన్నాయన్నారు.గత 22 సంవత్సరాలుగా తెలుగు ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తున్న డాక్టర్ కాసర్ల నరేశ్ రావు ప్రస్తుతం నిజామాబాద్ రూరల్ మండల పరిధిలోని గుండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు.ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులైన డాక్టర్ కాసర్లకు ఈ పెందోట పురస్కారం లభించడం పట్ల వేదిక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ శర్మ,ఉపాధ్యక్షుడు గంట్యాల ప్రసాద్, కోశాధికారి చింతల శ్రీనివాస గుప్త, మహిళా కార్యదర్శి డాక్టర్ శారద,కార్యదర్శులు తంగుడిగె శ్రీనివాస్, సుంకరి గంగాధర్ అభినందనలు తెలియజేసారు.

## ఐదు సంవత్సరాలకు సంబంధించిన వివరాలు అందజేయాలి



### సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన వినియోగదారుల మండలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీకి గత 5 సంవత్సరాలకు సంబంధించిన "జనని సురక్ష యోజన" నిధుల వివరాలను అందజేయాలని ఇందూరు వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సమాచారహక్కు చట్టం ద్వారా కోరారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి సమాచార హక్కు చట్టం దరఖాస్తు మేరకు ఇచ్చిన సమాచారంలో కేంద్ర నిధులు 19-20 సంవత్సరానికి గాను 20 లక్షల 36 వేలు తక్కువగా ఖర్చు తేడా, 20-21 సంవత్సరానికి గాను 60 లక్షల తక్కువగా ఖర్చు తేడా, 22-23 లో 99 లక్షల తక్కువగా ఖర్చు తేడా, రాష్ట్ర ప్రభుత్వానికి నిజామాబాద్ కు భారీ నిధులు వ్యత్యాసం ధృవ పడిందన్నారు. జననీ శిశు సంరక్షణకు సంబంధించి 20-21 లో 12 లక్షల 30 వేలు తక్కువగా ఖర్చు జరగడం పై వినియోగదారుల మండలి జే ఎస్ ఎస్ కె, జె ఎస్ వై కేంద్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి తో పాటు నిజామాబాదు జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ పాల్గొన్నారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ ):

రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలను కోరారు.గురువారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో" సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాలిటి టు ఎనిమల్స్" ఆధ్వర్యంలో , అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా పశు వైద్యాధికారి విజయ శేఖర్ రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ వారు ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి జంతువుల చట్టాల గురించి అవగాహన కల్పించాలని, బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలియజేయాలన్నారు.జంతువుల నిబంధనల ఉల్లంఘించినచో వెయ్యి రూపాయలు జరిమానా గాని, మూడు నెలలు జైలు శిక్ష గాని విధిస్తారని తెలియజేశారు.జిల్లాలో తూప్రాన్ టోల్గేట్, నర్సాపూర్ చౌరస్తా, కోలపల్లి చెక్పోస్టుల వద్ద పోలీసు, వెటర్నరీ, రవాణా శాఖ అధికారులతో సమీకృత చెక్పోస్టులు ఏర్పాటు చేస్తారని పశువుల అక్రమ రవాణాను నిరోధించి పట్టుబడిన పశువులను దగ్గర్లోని గోశాలలకు తరలించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి ముందుగానే బైండోవర్ చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జిల్లాలో కుక్కల బెడద, కోతుల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మెదక్ లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను అతి త్వరలో ప్రారంభించాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో పోలీసు ,వెటర్నరీ, రవాణా శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
14-06-2023




# విద్యార్థులు బాగా చదివి మంచి ప్రయోజకులు కావాలి

### ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్ )

మెదక్ జిల్లా శంకరంపేట్ (అ) గ్రామం మండలం , విరోజీ పల్లి తాండ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిడు పిల్లలందరూ బడిలో ఉండాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, గ్రామాలు తండాలలో విద్యా వికాసం జరగాలని, బడిడు పిల్లల కోసం ఇంటింటి సర్వే నిర్వ హించామని, పౌష్టికమైన ఆహారం,నాణ్యత గల విద్య కేవలం ప్రభుత్వ విద్యాలయాల్లో మాత్రమే సాధ్యమైతుందని, విద్యార్థులు బాగా చదివి మంచి ప్రయోజకులుగా తయారు కావాలని, ఇంకా పాఠశాలలో సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్య మంత్రి సూచనల మేరకు జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వ హిస్తున్నామన్నారు.చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు.చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చని ,ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు సన్మార్గంలో నడవడానికి చదివే ముఖ్య కారణం అన్నారు. గతంలో ఉన్న పాఠశాలలో కంటే నేడు కొత్తదనంతో అన్ని రకాల వసతులను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, అహ్లాదకర వాతావరణం విద్యను అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు.జిల్లాలోనీ పాఠశాలలో ఇప్పటివరకు 93% పెండింగ్ పనులు పూర్తి చేశామన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు టాయిలెట్స్, వంట గదులు ,బెంచీలు తోపాటు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో, అన్ని వసతులు కల్పించామని విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, నాణ్యమైన భోజనం,తో పాటు అనుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా బడిలోన ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని, తమ పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ బుచ్చయ్య నాయక్ , తాహాసిల్దార్ గిష్మి బాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో ఘనంగా అభిరామ్ క్లినిక్ ప్రారంభోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మన్సురాబాద్ డివిజన్ పరి ధిలోని ప్రియదర్శిని కాలనీలో గురువారం అభిరామ్ క్లినిక్ ను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చంద్రారెడ్డి, అభిరామ్ క్లినిక్ నిర్వాహకులు విద్యాసాగర్, డాక్టర్ ఏ జి కృపా సాగరి (ఎంబిబిఎస్ ఎండి పీడియాట్రిక్స్ ఉస్మానియా) తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ల పరిసర ప్రాంతాల ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండేలా చిన్నపిల్లలకు నాణ్యమైన సేవలను అందించేందుకు మనసురాబాద్ లో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. క్లినిక్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను తక్కువ ధరలు అందించి వారి మన్ననలు అందుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ ఏ జి కృపాసాగరి మాట్లాడుతూ వైద్య సేవలు అందరికీ అందుబాటు ధరల్లో అందించే ఉద్దేశం తో కన్సల్టెంట్ ఫీజును కేవలం 300 రూపాయలకే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.తమ వద్ద అన్ని రకాల ప్రభుత్వ ఆసుపత్రిలో లేని వ్యాక్సిన్స్ సైతం తమ వద్ద అందుబాటులో ఉంటాయని, చిన్నారులకు ఎలాంటి ఆహారం అందించాలో చిన్నారుల తల్లిదండ్రులకు సందేహాలు ఉంటాయని వారికోసం సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు.మందుల కోసం ఎక్కడికో వెళ్లే అవసరం లేకుండా అభిరాం ఫార్మసీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి భాస్కర్, కడారి యాదగిరి యాదవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా నాలాలపై దృష్టి పెట్టండి

### జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ని కలసిన బండి రమేష్...

### ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం అందుబాటులో ఉంటాం... బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఎటు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పుడు వచ్చినా వారికి నిరంతరం అందుబాటులో ఉంటామని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ని బుధవారం ఆమె కార్యాలయంలో కలిశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై రమేష్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జనరల్ కమిషనర్ స్థానిక నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజవర్గం లో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు చెత్త తరలింపు పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన రమేష్ అధిక నిధులు అవసరమైన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...

# నాగ్ పూర్ ఫ్యాక్టరీలో పేలుడు

### ఐదుగురు మృతి, మరో ఐదుగురికి గాయాలు

నాగ్ పూర్: హింగ్న పోలీస్ స్టేషన్ పరిధిలోని ధమ్న గ్రామంలో ఉన్న చాముండి ఎక్స్ ప్లోజివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో పేలుడు సంభవించింది. ఈ పేలుడు ప్రమాదంలో ఐదుగురు చనిపోగా, మరో ఐదుగురికి గాయాలయ్యాయని నాగ్ పూర్ సిటీ పోలీస్ కమిషనర్ రవీందర్ సింఘాల్ తెలిపారు. చనిపోయిన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనస్థలిలో క్రైమ్ బ్రాంచ్, సీనియర్ పోలీస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఫ్యాక్టరీలో పేలుడు మధ్యాహ్నం 1 గంటకు జరిగింది. ఆ సమయంలో కార్మికులు ప్యాకింగ్ చేస్తున్నారని స్థానిక పోలీస్ అధికారి తెలిపారు. కార్మికుల మృత దేహాలను పోస్ట్ మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఇంకా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 18,19న ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్ష

### నాలుగు రోజులు పాటు మూసివేయనున్న సింగరేణి మైదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మందమర్రి, బెల్లంపల్లి ఏరియా అభ్యర్థులకు జూన్ 18, 19న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా జిఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో ఈపి ఆపరేటర్ ట్రైనీ కొరకు 187 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో జూన్ 18, 19న ఎంపిక పరీక్ష నిర్వహించి, ఎంపిక చేయడం జరుగుతుందన్న తెలిపారు. ఈ ఎంపిక పరీక్ష పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుండి నిర్వహించబడుతుందన్నారు. అదేవిధంగా ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో మైదానాన్ని జూన్ 16 నుండి 19 వరకు సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం మూసివేయడం జరుగుతుందని తెలిపారు. మైదానానికి వ్యాయామం కొరకు వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈడి డిజిఎం రాజన్న, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, కేకే ఓసిపి ఇంజనీర్ రాజు, వర్క్ షాప్ ఎస్ఈ నాగరాజు నాయక్, డివైపిఎం లు మైత్రేయ బందు, సత్యబోస్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కనెక్షన్ల కోసం ఇంటింటి సర్వే





### పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )

స్థానిక శంకరంపేట్ (అ) మండల కేంద్రంలో మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల పై ఇంటింటి సర్వేను పరిశీలించారు.సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కనెక్షన్లు ఏర్పాటు చేసిన తర్వాత కుటుంబ సభ్యులు పెరగడంతో, తాగునీటి అవసరాలు అనుగుణంగా ఏర్పాటు కోసం పది రోజులపాటు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మంచి నీటి కనెక్షన్లు కుటుంబ సభ్యుల వివరాలు, నీటి అవసరాలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ అభివృద్ధి చేసిన ప్రత్యేక యాప్ లో నమోదును స్వయంగా పరిశీలించి నమోదు చేశారు.పెరిగిన కుటుంబాలకు అనుగుణంగా కావలసిన నీటి అవసరాలు గుర్తించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రత్యేక యాప్ సర్వే వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల నుండి ఆలస్య రుసుము వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుండి ఆలస్య రుసుము వసూలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ప్రైవేట్ కళాశాల ప్రారంభించిన తేదీ లోగా విద్యార్థిని, విద్యార్థులు హాజరు కాకపోవడంతో గురువారం విద్యార్థుల కు జరిమానా ఒక్కరోజుకు గాను రూ.500ల వరకు తీసుకోవడం జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ని సంప్రదించగా విచారణ చేపడతామని తెలిపారు

# గనిలో పేరుకుపోతున్న కార్మిక సమస్యలు

### తూతూ మంత్రంగా సేఫ్టీ కమిటీ సమావేశాలు

### ఎస్సిఈయు రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సింగరేణిలో ప్రతినెల అధికారికంగా నిర్వహించవలసిన సేఫ్టీ కమిటీ సమావేశాలు యాజమాన్యం నిర్వహించకుండా అనుకూలంగా, తమకు అనుకూలంగా ఉన్నవారితో తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించడం వలనే గనిలో కార్మిక సమస్యలు పేరుకుపోతున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్ విమర్శించారు. జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 1 గనిపై గురువారం యూనియన్ గని పిట్ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు గోపాల్ మాట్లాడుతూ, గని లో కొంతమంది సూపర్వైజర్లు కార్మికులు తమకు అనుకూలంగా ఉండటం లేదని ఇబ్బందులు పెట్టే పద్ధతులు మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా గనిలో పనిముట్ల కొరత, వెంటిలేషన్ సమస్య, పని ఒత్తిడి వంటి వాటితో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. గెలిచిన గుర్తింపు పత్రం తీసుకోకుండా నాలుగు సంవత్సరాల కాలం పరిమితి కావాలని పట్టుబట్టి సింగరేణిలో గెలిచిన సంఘాలు కార్మిక సమస్యలు పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. డిసెంబర్, 2021 లో మూడు రోజుల సమ్మె చేసిన డిమాండ్ లో భాగంగా ఆర్ఎల్సి వద్ద అన్ని యూనియన్లతో ఏప్రిల్, 2023లో చర్చలు జరపగా, ఆసమయంలో యాజమాన్యంపై ఒత్తిడి తేవడానికి సిఐటియు ఆధ్వర్యంలో అన్ని జిఎం కార్యాలయాల ముందు ఒక్కరోజు దీక్ష చేసి, ఒత్తిడి చేయడం జరిగిందని, దీంతో రెండు రోజులు ఆర్ఎల్సి వద్ద చర్చలు జరిపి, 9 అంశాలపై ఒప్పందం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అందులో పెండింగ్లో ఉన్న వయస్సు పెంపు, మారుపేరు వంటిపై అన్ని యూనియన్లు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చిన సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపించారు. వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం మారుపేర్ల ఉత్తర్వులు సైతం జారీ చేయాలని, అదేవిధంగా విజిలెన్స్ విచారణ పేరుతో ఇబ్బంది పడుతున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటి రుణం ఆంక్షలు సవరించడం హర్షనీయం

### సిఐటియు వినతికి స్పందించిన సింగరేణి యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-







సింగరేణి కార్మికుల ఇంటి రుణం కొరకు తీసుకున్న 10 లక్షల రుణానికి యాజమాన్యం వడ్డీ చెల్లింపు చేసే పథకంలో ఆంక్షలు సవరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు ఇంటి రుణం వడ్డీ తిరిగి చెల్లింపు చేసే పథకంలో ఉన్న ఆంక్షలు సవరించాలని యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్లో యాజమాన్యానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, స్పందించిన యాజమాన్యం ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అందులోని ఆంక్షలు సవరిస్తూ, తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొత్తగా రుణం తీసుకున్న వారికి ఒక సంవత్సరంలోపు దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన మొదటిసారి లేకున్నా, మధ్యలో తీసుకురావడం జరిగిందని, దీంతో ఈ నిబంధన తెలియక చాలామంది కార్మికులు ఈ పథకానికి దూరం అవుతున్నారని, వడ్డీ చెల్లింపులో కార్మికులకు నష్టం జరుగుతున్న అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. తాజా ఉత్తర్వుల్లో సంవత్సరంలోపు దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన తీసివేయడం జరిగిందని, తక్కువ వడ్డీ చెల్లింపు నిబంధనను సవరించడం వలన చాలామంది కార్మికులకు లబ్ధి చేకూతుందన్నారు. అనుక్షణం యాజమాన్యం ఇచ్చే ఉత్తర్వుల పట్ల అవగాహన కలిగి ఉంటూ, యాజమాన్యం దృష్టికి లోపాలు తెలిసేలా వినతిపత్రాలు ఇస్తూ, ఒత్తిడి చేస్తూ, కార్మికులకు అవగాహన కల్పిస్తున్న సిఐటియు కృషిని గమనించి కార్మికులు సిఐటియు యూనియన్ ను బలపరచాలని కోరారు.

TIMES OF VARTHA (14-06-24)F_times of varha main (13-2).qxd 6/14/2024 5:35 AM Page 4



# ఇంటి వద్దనే అడ్మిషన్ అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పేద విద్యార్థులకు సమాచారం లేకపోవడంతో సీటు కోల్పోకూడదనే సదుద్దేశ్యంతో గురువారం పట్టణ ప్రభుత్వ ఆదర్శ (మోడల్) ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి విద్యార్థుల ఇంటి వద్దకే వెళ్లి, వారి అడ్మిషన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇటీవల పాఠశాల నందు 6వ తరగతి ప్రవేశాలకై విడుదల చేసిన 100 మంది అభ్యర్థుల జాబితాలో ఇద్దరు విద్యార్థులు ఫోన్ అందుబాటులో లేకపోవడంతో, అడ్మిషన్ కొరకు వారి నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వలన పోస్టుమాన్ సహకారంతో వారి ఇంటి వద్దకు వెళ్లి, సీటు వచ్చిన విషయం వారికి తెలియజేసి, వారి అడ్మిషన్ దరఖాస్తు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరులో ఒకరు పట్టణంలోని మొదటి జోన్ చెందిన మురళికృష్ణ కుమారుడు ఎస్ సూర్య , మరొకరు రామకృష్ణాపూర్ పట్టణంలోని తిలక్ నగర్ చెందిన విజయ్ కుమార్ కుమారుడు బి హర్షిత్ లు కలరు. పేద విద్యార్థులు సీటు కోల్పోకూడదు అనే సదుద్దేశ్యంతో ఈ ప్రయత్నానికి పాఠశాల ఉపాధ్యాయుడు అమీర్ పాషా, పాఠశాల పోషకులు సాయి ప్రసాద్, పూర్ణచందర్ లు సహకరించారని తెలిపారు.





## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

అధికారంలో ఉన్న లేకున్న బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ,వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, పట్టణం మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ లు తెలిపారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నంది వెంకటస్వామి ఇటీవల పాముకాటుకు గురై మృతిచెందగా,రెండు లక్ష రూపాయల పార్టీ భీమా చెక్కును గురువారం వెంకట స్వామి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సుదర్శన్ గౌడ్, మహేష్ లు మాట్లాడుతూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ జాడి శ్రీనివాస్,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జైలు శిక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురు వాహన దారులకు బెల్లంపల్లి జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ ఆధ్వర్యంలో తాళ్లగూరిజాల ఎస్ఐ నరేష్ గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురు మందు బాబులకు కోర్టు కు తరలించే ముందు తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్లో బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మద్యం సేవించి, వాహనం నడితే జరిగే అనర్థాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారికి జరిమానాలు పడటమే కాకుండా జైలు శిక్ష సైతం పడుతుందని, వారి లైసెన్స్ రద్దు కొరకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తామన్నారు.

## రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత

**పోలీసుల అనుమతితో దహన సంస్కారాలు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఆనారోగ్యంతో గత 10 రోజుల క్రితం చనిపోయారని, వారికి సంబంధికులు ఎవరూ రాలేదని తెలుసుకొని ఆ రెండు అనాధ శవాలకు అంత్యక్రియలను చేయమని 1వ ఠాణా సి.ఐ విజయ్ బాబు కోరగా అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మద్దుకూరి సాయిబాబు, సంస్థ కార్యదర్శులు కాసుల సాయితేజ, జయదేవ్, 1వ ఠాణా పోలిస్ సిబ్బంది నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుంట శ్రీశైలం జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత గుంట శ్రీశైలం జన్మదిన వేడుకలు గురువారం ఆయన స్నేహితులు, బంధువులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో శ్రీశైలంకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, మిఠాయి పంచిపెట్టారు. అదేవిధంగా జిల్లాలోని పలు ప్రాంతాలలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి వేడుక నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంఘం అభివృద్ధికి, కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటూ, వారికి సహాయ సహకారాలు అందిస్తూ, అండగా ఉంటాడని, సంఘసంస్కర్తగా, మానవత వాదిగా ఎంతోమంది పేదవారికి సహాయం చేసే గొప్ప వ్యక్తి శ్రీశైలం అని కొనియాడారు. ఆయన ఇదేవిధంగా మరిన్ని జన్మదిన వేడుక నిర్వహించుకొని, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత నల్లాల ఓదులు సైతం గుంట శ్రీశైలంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బందు,మిత్రులు , శ్రేయోభిలాషులు ఎస్ ప్రభాకర్ రావు, సంగి సంతోష్, కదారి జీవన్ కుమార్, సత్యనారాయణ, రాచర్ల రవి, బత్తుల రమేష్, రాగిడి రామిరెడ్డి, ఉప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హవెల్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన హవెల్స్ షోరూం ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోవూరు విట్టల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు రాబోయే రోజుల్లో వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, హరీష్, కిష్ణ, బాబీ సింగ్, నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను భోదిస్తున్నాయి...**

**జి హెచ్ ఏం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

బాలానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను బుధవారం డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా పదవ తరగతి లో అత్యుత్తమ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి మంచి బహుమతి అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ యల్.శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్ జ్యోతి తోపాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా,నాయకులు ఎలిజల యాదగిరి,శ్రీనివాస ముదిరాజ్, బాజని నాగేందర్ గౌడ్,ప్రేమ్ కుమార్,నాగరాజు గౌడ్, మానేపల్లి రాము,మహమ్మద్ సోఫీ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...



## పరిమితికి మించి అక్రమంగా మూగజీవాల తరలింపు

**కేసు నమోదు చేసిన పోలీసులు**






**టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-**

మూగజీవాలను పరిమితికి మించి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌటాల నుండి హైదరాబాద్ కు పరిమితికి మించి ఎద్దులను తరలిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించగా, రెండు డిసిఎం వ్యాన్లు అనుమానాస్పద కనిపించడం జరిగిందని, వాటిని తనిఖీ చేయగా, అందులో పరిమితికి మించి ఎద్దులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేరానికి కారణమైన వాహనాల డ్రైవర్లు హైదరాబాద్ బహుదూర్ పూర్ కు చెందిన ఎండి హైమద్, సయ్యద్ అలీమ్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వారికి సహాయకుడైన లక్ష్మీ నగర్, వాంకిడి కి చెందిన మీర్జా జావేద్, ఎద్దులను సరఫరా చేసే వాంకిడి చెందిన సాదిక్ లపై సైతం యానిమల్ క్రూయాల్టీ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం..

**రానున్న బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలో ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు చేయండి...**

**జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసిన ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ జనాబ్ హమీద్ పటేల్ సహబ్, రానున్న బక్రీద్ పర్వదినాని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రార్థనల కు అన్ని ఏర్పాట్లు చేయండి, నియోజకవర్గ అభివృద్ధికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయండి..శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని,నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి సమీక్ష సమావేశం నిర్వహించరు,అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వినతిపత్రాన్ని అందించారు..అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు..

## హెచ్ పీ ఎస్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ ప్రాంతంలో హెచ్ పీ ఎస్ స్కూల్ పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హెచ్ పీ ఎస్ స్కూల్ యాజమాన్యానికి అపారమైన విధ్యానుభవం ఉందని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాలలో విద్యార్థులను నిష్ణాత్తులుగా తయారు చేసి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తెలుసుకురావని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మేటూరి దయానంద్ గుప్తా, పాల్దే లక్ష్మికాంతం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ,హరీష్,కిష్ణ, బాబీ సింగ్,నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-06-24)F_times of varha main (13-2).qxd 6/14/2024 5:35 AM Page 5



## అంబంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అంబం (వై) గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఎంపిపి కొండెంగల శ్రీనివాస్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వం పాఠశాలలు తెరిచిన రోజే పాఠ్యపుస్తకాలు అందజేయాలని ఆదేశించడంతో విద్యార్థులకు వీటిని అందజేశారు. ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన చిట్టి మోదు విష్ణు(42) గురువారం సాయంత్రం వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లాడు. విష్ణు తాటి చెట్టు ఎక్కుతుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో వచ్చిన భారీ వర్షానికి తాటి చెట్టు పై పిడుగు పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విష్ణు మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. విష్ణు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు విష్ణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన బసవ లక్ష్మీ నరసయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రభారి బస్వాపురం లక్ష్మీనరసయ్య వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జి. కిషన్ రెడ్డిని, హోం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎడపల్లి మండలంలో వృధా అవుతున్న త్రాగునీరు

### పంచాయతీలపై విద్యుత్ భారం..
### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





బెంగళూరు,ఢిల్లీ వంటి నగరాల్లో నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ప్రభుత్వాలు నీటి సరఫరాకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో త్రాగునీరు వృదా అవుతుంది. త్రాగునీటిపై నియంత్రణ లేక పోవడంతో నిత్యం లక్షలాది లీటర్ల త్రాగునీరు వృదా అవుతుంది. మండలంలో అనేక ప్రాంతాలలో త్రాగునీటి కొరతతో ఓ ప్రక్క జనం ఇబ్బంది పడుతుంటే మరో ప్రక్క త్రాగునీటిని వృదాచేస్తున్నారు. మండలంలోని వివిద గ్రామాలకు మిషన్ భగీరద ద్వారా వచ్చే త్రాగునీటితో పాటు గ్రామాలలో వున్న బోర్ల నీటిని కూడా త్రాగునీటికి ఉపయోగిస్తున్నారు. మిషన్ భగీరద నీటిని, బోర్ల ద్వరా వచ్చే నీటిని గ్రామాలలో ఒకే వాటర్ ట్యాంక్ లలోకి ఎక్కిస్తున్నారు.ట్యాంకులు నీటితో నిండిన తరువాత నీటి సరఫరాను నిలిపి వేయాల్సిన గ్రామ పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరద సిబ్బంది నీటి సరఫరాను నిలిపి వేయకుండా నిరంతరంగా సరఫరా చేస్తున్నారు.దీంతో వాటర్ ట్యాంక్ లు ఓవర్ ఫ్లో అయి నీరంతా వృదాగా పోతుంది. దీంతో లక్షలాది లీటర్లత్రాగు నీరు వృదా అవుతుంది. అంతేగాక గ్రామాలలో నడిపే బోర్లను ట్యాంక్ లు నిండిన తరువాత బోర్లను ఆఫ్ చేయక పోవడం వల్ల కూడా ట్యాంక్ లు ఓవర్ ఫ్లో అయి నీరు వృదా అవుతుంది. బోర్లను ఆఫ్ చేయకుండా నిర్వరామంగా నడుపుతుండడంతో గ్రామ పంచాయతీలకు వేలాది రూపాయల కరెంట్ బిల్లు వచ్చి, గ్రామ పంచాయతీలకు ఆర్దిక బారం అధిక మవుతుంది. ఇప్పటికే నిదుల కొరత తో గ్రామ పంచాయతీలు సతమత మవుతుంటే పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం కారణంగా బోర్లకు వచ్చే విద్యుత్ బిల్లులతో పంచాయతీలపై మరింత బారం పడుతుంది. కావున అధికారులు ఈ విషయమై తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈతచెట్లకు ప్లాస్టిక్ బిందెల దర్శనం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈత చెట్ల కైనా తాటి చెట్ల కైనా కల్లు కోసం మట్టితో చేసిన కల్లు కుండలే కడతారు...ఎక్కడ చూసినా మట్టికుండలే దర్శమిస్తాయి. ఇది నిన్నటి మాట కానీ నేడు మట్టి కుండల స్థానంలో ప్లాస్టిక్ బిందెలు కడుతున్నారు. మట్టి కుండలో కల్లుల రుచికరంగా వుంటుందనేది నిన్నటివరకు వినిపించిన మాట... కానీ అది నేడు రివర్స్.... ఈత చెట్లకు,తాటి చెట్లకు ప్లాస్టిక్ బిందెలే దర్శనమిస్తున్నాయి. మట్టి కల్లు కుండల్లో కల్లు తక్కువగా పడుతుందని కాదు వాటిని కొందరు వ్యక్తులు రాళ్లతో కొట్టి ద్వంసం చేస్తున్నారని అంటున్నారు కల్లు గీసే గౌడన్నలు. అంతేకాకుండా మట్టి గొబ్బలు తయారు చేసేవారు గ్రామాల్లో కరువైనారని గౌడన్నలు చెపుతున్నారు.దీంతో గౌడన్నలు ఈత చెట్లకు తాటి చెట్లకు ప్లాస్టిక్ బిందెలు కట్టి కల్లు సేకరిస్తున్నారు. దీంతో గొబ్బల్లో కల్లు తాగే కల్లు ప్రియులు ఇకపై ప్లాస్టిక్ బిందెలలోని కల్లు తాగాల్సిందే.

## అమెరికాలో సూర్యగ్రహణం సందడి

న్యూయార్క్ : ఉత్తర అమెరికాలో సోమవారం (ఏప్రిల్ 8) నాడు కనిపించే సంపూర్ణ సూర్యగ్రహణాన్ని సందర్శించడానికి అక్కడి జనం విశేషమైన ఆసక్తి చూపిస్తున్నారు. మెక్సికో లోని పసిఫిక్ తీరంలో ఈ సూర్యగ్రహణం కనపించనున్నది. ఇది కెనడా నుండి నిష్క్రమించే ముందు టెక్సాస్‌తోపాటు 14 ఇతర అమెరికా రాష్ట్రాలను దాటనుంది. 2017లో సంభవించిన సంపూర్ణ సూర్యగ్రహణం కంటే ఇదిదాదాపు రెండు రెట్లు ఎక్కువ కాలం ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమెరికా లోని పలు మార్కెట్లతోపాటు టూరిజం విభాగం గ్రహణ వీక్షకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి.

## రోగుల వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలి

### మండల ఆర్ఎంపి వైద్యులకు ప్రత్యేక సమావేశం
### మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఆర్ఎంపి వైద్యులు తమ వద్దకు వచ్చిన రోగుల వివరాలను రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సూచించారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, ఆదేశాల మేరకు ఆర్ఎంపి వైద్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోవు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీ వద్దకు వచ్చిన రోగుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేసుకొని వారి పూర్తి డేటా ఉండాలన్నారు. జ్వరంతో వచ్చిన వారి వివరాలు మీ దగ్గర నమోదు చేసుకొని వారిని ప్రతిరోజూ ఫాలో అవ్వాలన్నారు. జ్వరం వచ్చిన మూడు రోజుల తర్వాతనే వారికి రక్త పరీక్షలకు సిఫార్సు చేయాలన్నారు. ఎలీషా నిర్ధారణ లేకుండా ర్యాపిడ్ టెస్ట్ ఆధారంగా డెంగ్యూ మలేరియాను నిర్ధారించకూడదన్నారు. వృద్ధులకు అలాగే పిల్లలకు అధిక యాంటీ బయాటిక్స్ ఉపయోగించకూడదన్నారు. జ్వరంతో వచ్చిన వారి వివరాలను ఎప్పటికప్పుడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలియజేయాలన్నారు. ప్రభుత్వ దేశంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఇమామ్, ఫార్మా సిస్ట్ లక్ష్మి, మండల పరిధిలో ఉన్న ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## గోడ కూలి ముగ్గురు కూలీలు మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన రామగుండం సిపిఎం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాకు సమీపంలో ఓ ఇంటి నిర్మాణం పనులు చేస్తుండగ గోడ కూలి ముగ్గురు కూలీలు మృతి, మరొకరికి తీవ్రగాయాలాయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి అక్కడ పరిస్థితిని పరిశీలించి, సంఘటనకు సంబంధించిన దానిపై పూర్తి స్థాయిలో ధర్యాప్తు చేస్తామన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ముగ్గురు ప్రాణాలు పొయ్యి ఉండేవి కాదని తెలిపారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో అతనిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఈ దందా ఆగేదెన్నడు..?




- ప్రైవేట్ లో వేటు తప్పదా....? ఇష్టా రాజ్యంగా పెంచుతున్న ఫీజులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- పాఠశాలలోనే పుస్తకాలు కొనాలనే ఒత్తిడి
- విద్యాహక్కు చట్టం 2009 ఏమాయే
- ఫీజులు పెరిగినా టీచర్ల జీతాలు అంతంత మాత్రమే
- తెలంగాణ టీచర్ ప్రైవేట్ ఫోరమ్ మండిపాటు

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:



ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఉండవని, ఉపాధ్యాయు లు తక్కువ సంఖ్యలో ఉంటారని, తమ పిల్లవాడిపై ప్రత్యేక శ్రద్ద పెట్టరని అనే మానసిక ఆలోచనతో సామాన్య తల్లి దండ్రులు ఎంతో కష్టపడి, తమకంటే గొప్పస్థాయిలో తమ పిల్లలుం డాలి అనే ఉద్దేశ్యంతో ప్రయివేటు పాఠశాలకు పంపిస్తే, వారి రక్తాన్ని జలగలాగ పీల్చి పిప్పి చేస్తున్నారు. కార్పొరేట్ యాజమాన్యాలు విద్య అందరికీ అవసరం అని, ఆ అవసరం కోసం తల్లిదండ్రులు ఏమైనా చేస్తారు అని, ఒక అవకాశ వాదంతో, ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులు ఆఖరికి షూ కూడా మా పాఠశాల్లో కొనాలని ఒత్తిడి చేస్తూ, సగటు మధ్య తరగతి కష్టాన్ని ఒక వైపు జలగాలాగా పీలుస్తున్న, విద్యశాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ, కేవలం ప్రెస్ నోట్ లకే ప్రాధాన్యం ఇస్తూ, చరవాణిలో సంప్రదిస్తే అందుబాటులో లేకపోవడం, ఒక వేళ ఉన్నా యాజమాన్యాలకు వంత పాడుతున్నారు. అంటేనే అర్థం చేసుకోవచ్చు, వారి మధ్యల ఉన్న సఖ్యత, అవినాభావ ఆర్థిక సంబంధం విద్యహక్కు చట్టం 2009 ఏమైంది, ఫీజుల నియంత్రణ కోసం వేసిన చట్టాలు ఏవి, జీవో ఎంఎస్ నంబర్ 1 1994 ప్రకారం వసూలు చేసిన ఫీజులో సగం టీచర్లకు జీతాల రూపం లో చెల్లించాలి. ఎన్ని ప్రభుత్వాలు మారిన టీచర్ల జీవితాలు, జీతాలు మారక పోగ, యాజమాన్యాల అర్థిక దోపిడీ ఎక్కువవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు అండగా అటు ప్రభుత్వం, ఇటు విద్యాశాఖ అధికారులు తోడుగా, అండగా ఉండటంతో వాళ్ల అరాచకాలకు అంతులేకుండా పోతుంది. ఆర్టీఏ అధికారులు సైతం ప్రతీ సంవత్సరం వెహికల్ యొక్క నాణ్యత, వాటి సామర్థ్యత, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి. వాహనంలో, అనేక కనీస జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. స్థానిక విద్యాశాఖ అధికారులకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున ఎన్ని సార్లు వినతి పత్రం ఇచ్చినా..., నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించే తీరు హాస్యాస్పదం. ఈ సంధర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ మాట్లాడుతూ....వేసవి కాలంలో వేతనం ఇవ్వక, ఏప్రిల్ లో చివరి 7 రోజులు కూడా వేతనం చెల్లించకుండా, ఈపిఎఫ్.పీఎఫ్, కనీసం గుర్తింపు కార్డు ఇవ్వక, అనుమతి లేని, యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్ యొక్క శ్రమను దోపిడీ చేస్తూ, జీవోలను తుంగలో తొక్కుతూ, అటు రాజకీయ నాయకుల అండతో, ఇటు విద్యాశాఖ అధికారుల అండదండలతో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, విద్యార్థులను, వాళ్ళ తల్లిదండ్రులను సైతం ఇంతగా దగా, మోసం చేస్తుంటే, చాలా కలతగా ఉందన్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజుల నియంత్రణ చట్టం, టీచర్ల వెతలు, వేతనాల విషయాల్లో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షాన తెలంగాణా ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున విద్యాశాఖ అధికారుల కార్యాలయాల ముట్టడి, సంబంధిత పాఠశాలల ముందు ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేడతామని హెచ్చరించారు.





# గూడూరు సిసి ఐలయ్యకు సతివియోగం

**ఐలయ్యను పరామర్శించిన డిఆర్డిఎ ఏపీడి జయశ్రీ**

**శోకసముద్రంగా మారిన గుండెగ**

**పూలమ్మ అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు**

టైమ్స్ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా:



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని అయోధ్య పురం క్లస్టర్ లో డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న కందిక ఐలయ్య సతీమణి కందిక పూలమ్మ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో బుధవారం రాత్రి మృతి చెందారు. పూలమ్మ మృతి చెందిన సమాచారం అందుకున్న మహబూబాబాద్ డిఆర్డిఏ ఏపిడి జయశ్రీ, హెచ్ఆర్ డిపిఎం అశోక్ పాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గురువారం ఐలయ్య స్వగ్రామం గుండెంగలో పూలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఐలయ్య కుటుంబ సభ్యులను ఓదార్చే మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం తరఫున అందవలసిన ఆర్థిక సహాయాన్ని డిఆర్డిఏ ఎ పి డి జయశ్రీ అందజేశారు. ఐలయ్య ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్ కావడంతో గూడూరు మండలంలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల లీడర్లతో పాటు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపీటీసీ కత్తి స్వామి, మండల ఎస్టీ సెల్ నాయకులు వంకడోత్ కొమ్మాలు, సెర్ప్ ఐకెపి ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నాయకులు. గుల్లపల్లి శ్రీనివాస్, కందిక రమేష్, గోలి కొమురయ్య, ఆలేటి శ్రీనివాస్, స్త్రీ నిధి ఆర్ఎం మధుకర్ వరంగల్ మహబూబాబాద్ జిల్లా ఏపీఎంలు, సీసీలు యాలాద్రి కుమారస్వామి, జ్యోతి రాణి, నరిని మంజుల, ఆశ పర్వీన్ సింగారపు బాబు, ఏలియా వివో ఎలా మండల అధ్యక్షురాలు దారం శ్రీలత, మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల వివోఏలు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు తెలిపారు.

# ఆర్టీసీ బస్టాండ్ ప్రజాప్రయోజనాల కోసం వాడాలి

**బస్టాండ్ లో బంకు ఏర్పాట్లను రద్దు చేయండి: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని ప్రయాణికుల అవసరాలకు ఉపయోగించాలి తప్పితే ఆ స్థలంలో బంకు ఏర్పాట్లు నిర్ణయాన్ని రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ బంకు ఏర్పాటును వ్యతిరేకిస్తూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి అశోక్ ను ఎస్కే ఉమర్ పార్టీ శ్రేణులతో కలిసి బంకు అనుమతులను రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో నిత్యం వందలాదిమంది ప్రయాణికులతో జన సందోహంగా ఉంటుంది. ఆ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ఆ ప్రాంతంలో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. పొరపాటున జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ప్రాణ నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఆ ప్రాంతంలో బంకు నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వరికూటి వెంకట్రావు, తేజవత్ బీముడు, తోలేం వెంకటేశ్వర్లు, డి బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూఘర్ భవనాన్ని పరిశీలించిన అధికారులు...

**ఉర్దూఘర్ కమిటీకి నోటీసుల జారీ..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ రోడ్ లో గల ఉర్దూఘర్ కమిటీ నాయకులకు నోటీసులు జారీ అయ్యాయి. ఉర్దూఘర్ ఎదుట ఉన్న తమ కార్యాలయాన్ని ఉర్దూ ఘర్ కమిటీ నాయకులు ఆక్రమించుకుని ఇతరులకు అప్పచెప్పడం జరిగిందని బోధన్ ఉర్దూ జర్నలిస్టు ఫోరం నాయకులు ఖుర్షీద్, సభ్యులు గురువారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తహసీల్దార్ కు విచారణ జరపాలని ఆదేశించడం జరిగింది. దీంతో గురువారం తహసీల్దార్ గంగాధర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్ లతో కలిసి ఉర్దూఘర్ భవనాన్ని పరిశీలించారు. ఆక్రమించుకున్న కార్యాలయంలో షాపు పెట్టుకున్న వారిని విచారించారు. వారి నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఉర్దూఘర్ కమిటీ సభ్యులను సంప్రదించారు. సభ్యులు స్థానికంగా లేకపోవడంతో వారికి నోటీసులు పంపించడం జరుగుతుందని తహసిల్దార్ గంగాధర్ తెలిపారు.

# కేసీఆర్ పై ఈడీ కేసు..?

**కేసీఆర్ పై ఈడీ కేసు నమోదు పై ఎంపీ రఘునందన్ రావు వాక్యాలు..**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )






మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొద్దిసేపటి క్రితం మాజీ సీఎం కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు చేసిందని అన్నారు. కేసీఆర్ కోసం కొద్దిసేపటి క్రితం కేసీఆర్ కోసం ఈడీ అధికారులు వచ్చారని వ్యాఖ్యానించారు. తన సన్మాన సభలో ఎంపీ రఘునందన్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. జీవిత కాలం మెదక్ ప్రజలకు రుణపడి ఉంటానని, రఘునందన్ అంటే మాటల మనిషి కాదు..చేతల మనిషి అని ఆయన అన్నారు. పైసలు, మందు ఓపెన్‌గా పంచినా ఓడిపోయారని ఎన్నికలను ప్రస్తావించారు. వెంకట్రామిరెడ్డి వెయ్యి కోట్లు పెడితే వాటిని లెక్కచేయకుండా గెలిచానని, రాజకీయాల్లో రాణించాలంటే ఆత్మ విశ్వాసం ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు. కేసీఆర్, హరీష్ రావు, వెంకట్రామిరెడ్డిలకు ముందుంది ముసళ్ళ పండుగ అని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. 'సిద్ధిపేటలో హరీష్‌రావు ఉండగా...ఎస్మార్ట్‌లో ఆయన ఉన్న మీటింగ్‌కి ఇంకొకరు వస్తారని హరీష్ రావు కూడా ఊహించలేదు. దుబ్బాకలో దెబ్బ కొట్టిన అని ఆరడుగుల హరీశ్ ఎగిరిండు. యుద్ధం మొదలు పెట్టాక గెలిచేవరకు ఒదిలిపెట్టొద్దు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్యాడర్‌తో కలిసి ముందుకు సాగాలి. జనం గుండెల్లో ఉన్నాం కాబట్టి గెలిచాం" అని రఘునందన్ రావు అన్నారు.

# రాజ్యమేలుతున్న అక్రమ నిర్మాణాలు?




ప్రచురితమైన వార్త






భగాయత్ గ్రామ నక్షా, 2019 లో జారీ చేసినట్లు మున్సిపల్ అధికారులకు అందజేసిన చదరపు గజాల నక్షా.

వక్ఫ్ సర్వే నెంబర్ 963 లో బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్న నక్షా.

(మొదటి పేజీ తరువాయి)..

అంతర్వల నిర్మాణ పనులను ఆపి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. అంతేగాక భాగాయత్ గ్రామ, హెూనేగిరి మండలం పరిధిలోని సర్వే నెంబర్ 119, 119 ఆ, సంబంధించిన దస్త్రాలతో పాటు భువనగిరి అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే సెటిల్మెంట్ వారు సర్వే చేసిన 119 సర్వేనెంబర్ టీపన్ నక్షాతో పాటు లొకేషన్, పట్టేదారుల పంచనామా రైతులను సమర్పించాలని కోరినట్లు తెలిపారు. ఇందుగాను తేది 16/1/2019 లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, భువనగిరి డివిజన్, యాదాద్రి అన్న చిరునామా సంతకంతో ప్రిపేర్ చేసిన లక్ష ప్రతిని వాట్సాప్ ద్వారా మున్సిపల్ అధికారులకు పంపి, వారిని బూరిడి కొట్టించే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ సెటిల్మెంట్ అబ్దుల్ మజీద్‌తో టైమ్స్ ఆఫ్ వాటర్ సంప్రదించగా తాను యాదాద్రి భువన జిల్లా లో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నానని, తేది 16/1/2019 లో సర్వేనెంబర్ 119 అంటూ తయారుచేసిన నక్ష తన హయాంలో సర్వే చేసి తయారుచేసింది కానే కాదని స్పష్టం చేశారు. తమ శాఖ ఏదైనా సరే నెంబర్ టీపన్ హద్దులను నిర్ణయించాలంటే తమ దగ్గర ఉన్న రికార్డులను పరిశీలించి ఆ నెంబర్ లోని పట్టేదారులకు నోటీసులు జారీ చేసి సర్వే చేస్తామని తెలిపారు. చదరపు గజాలలో సబ్ డివిజన్ చేయమని స్పష్టం చేశారు. ఒకవేళ ఆ సర్వే నెంబర్ లోని పట్టేదారులు వారి కాస్తూ మేరకు, వారికి ప్రభుత్వం జారీ చేసిన పట్టేదారు పాస్ బుక్ లలో ఉన్న భూమి మేరకు, సదరు పట్టేదారులు దారులు సర్వే కావలసిన రుసుమును బ్యాంకులో చెల్లించి వాటి ప్రతులను తహాసీల్దార్ అందజేస్తే, వారి ఆదేశాల మేరకు ఆ సర్వే నెంబర్ లోని పట్టేదారులతోపాటు పక్క సర్వే నంబర్లలో ఉన్న పట్టేదారులకు నోటీసులు అందజేసి తదనంతరం వారి సమక్షంలో సర్వే చేస్తామని, పంచరనామ నిర్వహించి పట్టేదారుల సంతకాలు సాక్షుల సంతకాలు తీసుకుంటామని భువనగిరి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అబ్దుల్ మజీద్ టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు. ఆర్థిదారులకు సర్వే ప్రతి కావాలంటే సంబంధిత అధికారుల నుండి తీసుకోవాల్సి వస్తుందని తాము మాత్రం నేరుగా ఎవరికి జారీ చేయమని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో మూతపడ్డ భారత్ టాకీస్ లో కలిగి ఉన్న స్థలాలను కనుకుల జనార్దన్ రెడ్డి వారసుల నుండి కొనుగోలు చేశామని, అయితే వీరి పేర్లు భాగాయత్ గ్రామ ధరణి లో కలిగి ఉన్న 9 సబ్ ఖాతా నెంబర్లలో ఎవరి పేర్లు నమోదు అయినట్లు చూపించడంలేదు. అంతేగాక తొమ్మిది ఖాతాదారులకు తెలంగాణ ప్రభుత్వం పటేల్ పాస్ బుక్ లో జారీ చేయలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భాగాయత్ గ్రామ పరిధిలో కలిగి ఉన్న సర్వేనెంబర్ 119 యొక్క మింజుముల తరిభూమి ఏ ప్రాంతంలో కలిగి ఉన్నదో, అదేవిధంగా భువనగిరి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో కలిగి ఉన్న సర్వే నెంబర్ 963 వక్ఫ్ భూమినీ అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే సెటిల్మెంట్ అధికారితో సర్వే తోపాటు సబ్ డివిజన్ పంచనామా చేయించి అక్రమంగా అంతస్తుల భవన నిర్మాణాలను చేపట్టుతున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ రఫీ యొద్దిన్ గౌరి డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూడా భువనగిరి పట్టణ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల నిరోధించేందుకు దృష్టి సారించాలని ఆయన ఎమ్మెల్యేతో కోరుతున్నారు. అంతేగాక విధుల్లో అలసత్వం వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి వారిని హెచ్చరించాలని రఫీ యుద్దీన్ గౌరీ కోరుతున్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో 50% రాయితీ ఇవ్వాలి

**డీఈఓ ను కోరిన టియుడబ్ల్యూ జేఐజేయు జిల్లా కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూల్లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ కు టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. డిఈఓ దుర్గాప్రసాద్ కు జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో రాయితీ కల్పిస్తున్నట్టుగా జీవో విడుదల చేయాలని యూనియన్ నాయకులు కోరారు. డీఈవో దుర్గా ప్రసాద్ స్పందిస్తూ తక్షణమే దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి జీవో విడుదల చేయడానికి కృషి చేస్తానని తెలిపినట్లు యూనియన్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద బాలాజీ, జాతీయ నాయకుడు చింతల గంగాదాసు, కోశాధికారి ప్రసాదు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులో ఆధార్ కార్డు నమోదు చేసుకున్న కళ్యాణం ఆధ్య

**ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్సైన్స్**

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జన్మించి 52 రోజుల అతి చిన్న వయసులో ఆధార్ కార్డు నమోదు చేసుకున్న కళ్యాణం ఆధ్య ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్సైన్స్ అవార్డును అందుకుంది. నిజామాబాద్ మున్సిపల్ పరిధిలోని కళ్యాణం అన్వేష్, డాక్టర్ ఎంఎస్ అనూష దంపతుల కుమార్తె అయిన ఆధ్య అతి చిన్న వయసులో ఆధార్ నమోదు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పీ. సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066